

# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 22, జూన్ 2025

4 పేజీలు




## యోగాను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి







### ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకుందాం

### జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

(చిత్తూరు, జూన్ 21, మనం న్యూస్):- ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి దైనందన జీవితంలో యోగా సాధన నిరంతర ప్రక్రియగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ క్రీడా మైదానంలో యోగాంధ్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పి మణికంఠ చందోలు, జేసి జి.విద్యాధరి, డిఎఫ్ఓ భరణి, నగరపాలక మేయర్ అముద, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, తదితర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజులు యోగాంధ్ర కార్యక్రమాలు రెవెన్యూ, టూరిజం, తదితర శాఖల సమన్వయంతో నిర్వహించడం జరిగందన్నారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా గౌ. భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడి, గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో యోగా సాధన కార్యక్రమంలో పాల్గొని యోగా వలన కలిగే లాభాలను ప్రజలకు సందేశం రూపంలో పంపారన్నారు. జిల్లాలో యోగాంధ్రలో భాగంగా 7 ప్రదేశాలలో భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించగా అందులో పులిగుండు, బోయకొండ, కాణిపాకం, కంగుంది వంటి నాలుగు పర్యాటక స్థలాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 వేల మంది పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు 5 వేల మంది ట్రైనర్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల పైబడి ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి సర్టిఫికేట్ లు అందించడం జరిగిందన్నారు. యోగా ను నెల రోజుల కార్యక్రమంగా కాకుండా నిరంతర జీవన విధానంగా భావించి సాధన చేయాలని, యోగా ద్వారా ప్రజల మానసిక, శారీరక ధృఢత్వం మెరుగుపడుతుందన్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శ్వాస మీద ధ్యాస నిలిపి ప్రతి రోజు యోగా చేయండి.. సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రముఖుల చేతుల మీదుగా మెగా ట్రైనర్స్ కి ఎం విశాల్, రెడ్డి మస్తాన్, రాధిక, సునీత ప్రేమ్ రాయి ప్రశంస పత్రాలు, మెమొంటో లు అందజేశారు యోగ గురువులైన శ్రీనివాస్ నాయుడు, బాబు నాయుడు లకు ప్రశంసా పత్రాలు, అందజేశారు

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, టూరిజం అధికారి గౌరీ, బిజెపి పార్టీ ప్రతినిధి జగదీష్, ఆర్డీవో శ్రీనివాసులు, అర్బన్ ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు



## శ్రీకాళహస్తి అభివృద్ధిపై కేంద్ర మంత్రులతో చర్చించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

విశాఖపట్నం, జూన్ 21, మనం న్యూస్. విశాఖపట్నంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కేంద్ర మంత్రులతో సమావేశమై తన నియోజకవర్గానికి సంబంధించిన కీలక అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంలో ఆయన కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాప్‌రావు జాధవ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ రావు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన విభిన్న అంశాలపై సుధీర్ రెడ్డి నిర్మాణాత్మక చర్చలు జరిపారు. మౌలిక సదుపాయాల వృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల, శ్రీకాళహస్తి దేవస్థానాన్ని ప్రోత్సహించే పర్యాటక అభివృద్ధికి కేంద్ర సహకారం కోసం వివరించారు. కేంద్ర మంత్రుల సానుకూల స్పందనపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంతోషం ప్రకటించారు. రహదారి సదుపాయాలు, తాగునీటి సరఫరా మరియు ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద, వెల్‌నెస్ టూరిజం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన అమలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాలు రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారంతో శ్రీకాళహస్తి అభివృద్ధికి దోహదపడేలా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారి చొరవను ప్రతిబింబిస్తున్నాయి. కేంద్రం నుంచి బలమైన మద్దతుతో శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## యోగాను జిల్లా ప్రజలందరూ ప్రతిరోజు అభ్యసించి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి

### అన్నమయ్య జిల్లాను యోగాంధ్రలో మొదటి స్థానంలో నిలిపిన జిల్లా ప్రజలకు అభినందనలు.

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయచోటిలో 5000 మంది జిల్లాలో 8 లక్షల మందితో విజయవంతంగా యోగా నిర్వహణరాయచోటి జూన్ 21 మనం న్యూస్: యోగాను జిల్లా ప్రజలందరూ ప్రతిరోజు అభ్యసించి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని అన్నమయ్య జిల్లాను యోగాంధ్ర కార్యక్రమంలోని వివిధ అంశాలలో మొదటి స్థానంలో నిలిపిన జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నాయకత్వంలో 5000 మంది తో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటిలో 5000 మంది తో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మందితో 5050 ప్రాంతాల్లో యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు మన రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో గౌరవ ప్రధానమంత్రి మరియు గౌరవ ముఖ్యమంత్రి గార్ల ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా 05 లక్షల మందితో రాష్ట్రవ్యాప్తంగా 02 కోట్ల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఈ యోగా కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు అన్నమయ్య జిల్లాను యోగాంధ్ర కార్యక్రమంలోని యోగా శిక్షణలు యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ తదితర అంశాలలో మొదటి స్థానంలో నిలిపిన జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు మే 21 నుండి జూన్ 21 వరకు జరిగిన యోగా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని జిల్లా ప్రజలందరూ యోగాను ప్రతిరోజు అభ్యసించి మానసికంగా శారీరకంగా ఆధ్యాత్మికంగా పరిణితి చెందాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో కృషిచేసిన జిల్లా అధికారులకు ఎంపీడీవోలకు ముఖ్యంగా రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ పిడిడిఆర్డిఏ సత్యనారాయణ రాయచోటి

6లో



## పరమహంస యోగానంద విద్యాలయలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

శాంతిపురం మండలం జూన్ 21 మనం న్యూస్: స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు విద్యాలయ కౌన్సిల్ ఎన్నిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రార్ధనతో ప్రారంభం కాగా, యోగాసనాలతో ముగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మరియు వైస్ ప్రిన్సిపల్ పార్దీవులు పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవం గొప్పతనాన్ని మరియు మన నిత్య జీవితంలో యోగాసనాలకు గల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేసి, యోగాను మన దయనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుని మంచి ఆరోగ్యాన్ని, మనోబలాన్ని,ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొలకెత్తిన గింజలను విద్యార్థులందరికీ అల్పాహారంగా ఇవ్వడం జరిగినది. ఆ తర్వాత విద్యాలయ కౌన్సిల్ ఎన్నిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాంతిపురం మండల విద్యాధికారి చంద్రశేఖర్ కౌన్సిల్లో ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జెస్ ఇచ్చి వారి యొక్క బాధ్యతలను వారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ విద్యాలయ కౌన్సిల్లో సభ్యులుగా ఎన్నికైన విద్యార్థులకు వారి యొక్క బాధ్యతలను చక్కగా నిర్వహించాలని సూచించారు.

## సంగీత నృత్య నిరాజనంలో నటరాజ నంది అవార్డు కైవసం చేసుకున్న కీర్తిక వర్మ

తిరుపతి,జూన్ 21,మనం న్యూస్:హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నృత్య నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ మరియు సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత నృత్య నీరాజనం - 2025 అనే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిలో సిల్వర్ ఓక్స్ విద్యాలయంలో మూడవ తరగతి చదువుతున్న గల్లా మహేష్, చంద్రకళల కుమార్తె గల్లా కీర్తిక వర్మ సంగీత నృత్య నిరాజనంలో పాల్గొని ఆమె తన ఉత్తమ ప్రతిభతో అందరిని ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగానూ నిర్వాహకులు ఆమెకు నటరాజ నంది అవార్డును బహుమతిగా ప్రదానం చేసి సత్కరించారు.








## కడ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనవిజయం



కుప్పం,జూన్ 21 మనం న్యూస్: కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన "యోగాంధ్ర" కార్యక్రమం భారీ విజయవంతంగా ముగిసింది. ఈ మహా కార్యక్రమంలో 5 వేలు మందికి పైగా ప్రజలు పాల్గొని యోగా ప్రాముఖ్యతను పంచుకున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు, ప్రజల్లో యోగా మీద అవగాహన పెంచే దిశగా ఈ కార్యక్రమం ముందడుగు వేసింది. ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఏఎస్ మాట్లాడుతూ:"యోగం అనేది కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరానికి, మనస్సుకు, ఆత్మకు శాంతిని చేకూర్చే మార్గం. కుప్పం ప్రజల ఆరోగ్యం కోసం ఇటువంటి విస్తృత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణం. ప్రజల ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు సామాజిక చైతన్యం కోసం కడ ఈ తరహా కార్యక్రమాలను కొనసాగించనున్నది కడా పి డి వికాస్ మర్మత్ తెలిపారు.

## ప్రభుత్వ ఉత్తర్వులు కచ్చితంగా అమలు చేయాలి

### ర్యాంపుల వద్ద జరిగే దోపిడి అరికట్టాలి

### తోతాపురి కిలో కు రూ12 ఇవ్వాల్సిందే

చిత్తూరు జూన్ 21మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు తోతాపురికి కిలోకి రు12 చెల్లించాల్సిందేనని మామిడి సంక్షేమ సంఘం, నేతలు,, రైతు సంఘం ప్రతినిధులు స్పష్టం చేశారు.. మామిడి కి గిట్టుబాటు ధర కల్పించే విషయం లో, గుజ్జు యజమానులు, ర్యాంపు నిర్వాహకుల వైఫల్యం తో పాటు ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తున్న నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘ ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు,, సంక్షేమ సంఘం నేతలు, డా. టి. జనార్దన్, ఆనంద్ నాయుడు లు మాట్లాడుతూ, జిల్లాలో మామిడి రైతులను ఆదుకునే విషయం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. ముఖ్య మంత్రి,, వ్యవసాయ శాఖా మంత్రి ప్రకటనలకు, కలెక్టర్ ఉత్తర్వులకు విలువ లేకుండా పోయిందని పేర్కొన్నారు. నేటికీ పలు ఫ్యాక్టరీ యజమానులు, రు 6 చెల్లించడం,, ర్యాంపుల వద్ద 3 నుండి 4 చెల్లించడం దుర్మార్గం అన్నారు.. అలాగే నేటికీ ధరల పట్టిక ఏర్పాటు చేయకపోవడం,, టోకెన్స్ జారీ,, అన్లోడింగ్ లో రాజకీయ జోక్యం కలగ జేయడం దారుణమని తెలిపారు. ప్రభుత్వ మద్దతుధర చెల్లించ కుంటే రైతులతో కలిసి ఉధ్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు..




ప్రభుత్వ సబ్సిడీ పెంచేందుకు కృషిఅక్రమార్కులపై తగు చర్యలు రైతులకు న్యాయం చేస్తాంకలెక్టర్ హామీజిల్లా లో పలు గుజ్జు ఫ్యాక్టరీ లు కిలో తోతాపురికి ?6 మాత్రమే రైతాంగానికి చెల్లిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కనుకు రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వం నుండి సబ్సిడీ పెంచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. శనివారం రైతు సంఘ ఆధ్వర్యంలో మామిడి కి గిట్టుబాటు ధర కోసం ధర్నా చేస్తున్న సంఘ ప్రతినిధులను కలెక్టర్ స్వయంగా తన చాంబర్ లోనికి ఆహ్వానించి వారితో సుదీర్ఘం గా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా,, దేశ వ్యాప్తంగా వున్న పరిస్థితుల మేరకు గుజ్జు యజమానులు రు 6 మాత్రమే చెల్లిస్తున్నందున ప్రభుత్వం ఆదుకునే తగు చర్యలు చేపట్ట నున్నామని తెలిపారు. ర్యాంపుల ఆగడాలు అరికడతామని,, క్రషింగ్ సందర్భంగా అందజేసే స్లిప్స్ లలో ధరను పొందు పరచేలా చర్యలు తీసికొంటామని కలెక్టర్ పేర్కొన్నారు.. జిల్లాలో నిబంధనలు తిలోలదకాలిస్తున్న 4 ఫ్యా క్టరీ లపై తగు చర్యలు తీసుకో బోతున్నట్లు తెలిపారు.. ర్యాంప్ లను సైతం క్రమబద్ధీకరిస్తామని చెప్పారు.. ఈ కార్యక్రమం లో,, రైతు సంఘం ప్రతినిధులు,డాక్టర్ టి. జనార్ధన్,ఎ. రామానాయుడు,మునీశ్వర్ రెడ్డి, ఆనంద్ నాయుడు, మునిరత్నంనాయుడు, ఉమాపతి,హేమలత,భారతీ, రాజేందర్ రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# "బంగారుపాళ్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు.."

**"విద్యార్థులతో కలిసి యోగాభ్యాసం చేసిన ఎమ్మెల్యే.. "**

**"ప్రపంచ దేశాలకు భారతదేశం అందించిన గొప్ప వరం యోగా.."**

**"విద్యతో పాటు విద్యార్థులు యోగాభ్యాసంపై ఆసక్తి పెంచుకోవాలి : పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."**





బంగారుపాలెం జూన్ 21 మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యోగా వేడుకల్లో "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు" ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 1000 మందికి పైగా విద్యార్థులు, నాయకులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలతో కలిసి ఎమ్మెల్యే మురళీమోహన్ గారు యోగా ఆసనాలు వేసి విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. "ప్రపంచదేశాలకు భారతదేశం అందించిన గొప్ప వరం యోగా " అని ఆయన కొనియాడారు. యోగా మన భారతీయ సంస్కృతిలో ఒక భాగమని, ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న ఆరోగ్య మంత్రంగా యోగా నిలుస్తోందని తెలిపారు. యోగా అనేది కేవలం శరీరక వ్యాయామం మాత్రమే కాదని, ఇది మనశ్శాంతి, మానసిక స్థైర్యం, జీవనశైలి మెరుగుదల కోసం ఒక సంపూర్ణ మార్గంగా నిలుస్తుందన్నారు. విద్యతో పాటుగా, యోగాభ్యాసంపై ప్రతి ఒక్క విద్యార్థి ఆశక్తి పెంచుకోవాలని, విద్యార్థులు చిన్ననాటి నుంచే యోగా అలవర్చుకుంటే, వారి ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, ఆరోగ్య స్థితి మెరుగుపడుతుంది అని చెప్పారు. యోగా ద్వారా శరీరాన్ని శక్తివంతంగా మార్చుకోవడమే కాకుండా, మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తిని కూడా పొందవచ్చని ఆయన అన్నారు. రోజూ కనీసం 30 నిమిషాల యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని ఆయన అన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో యోగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు యోగాను తమ రోజు వారి జీవితంలో భాగంగా మార్చుకోవాలి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ శిరీష పారి సిబ్బంది. ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం అంగరంగ వైభవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం తాహసిల్దార్ బాబురాజేంద్రప్రసాద్, ఎంఈఓలు నాగేశ్వరావు, రమేష్, ఎంపీడీవో ఎస్.కే.మహేష్, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గంగాధరనెల్లూరు నియోజకవర్గం పరిశీలకులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు ఎన్.పి.ధరణి నాయుడు, సర్పంచ్ ఎం.బి కృష్ణమూర్తి, టిడిపి నాయకులు జనార్దన్ గౌడ్, హేమచంద్ర నాయుడు, రమేష్, హరిప్రసాద్, ప్రతాప్ చౌదరి, రఘు. మోహన్ నాయుడు. ఎంఈఓ నాగేశ్వరావు. రాఘవేంద్ర నాయుడు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# యోగా అనేది ఓ దివ్యౌషధం

**బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి .నాగరాజ్**




కుప్పం జూన్21 మనం న్యూస్: బి సి ఎన్ విద్యాసంస్థల ఆధ్వర్యము లో జూన్ 21న 'అంతర్జాతీయ యోగా దినోత్సవము' నిర్వహించారు .ఈ కార్యక్రమానికి బి సి ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి. నాగరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయినారు . ఆయన మాట్లాడుతూ జూన్ 21 యోగాదినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఏంటంటే.. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుని, కనుకఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకొనుచున్నామని తెలిపారు యోగా మానసిక సమస్యలకుపరిష్కారంగా చెప్పబడుతోందిని, ప్రతీ రోజు యోగాభ్యాసం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని,ఒత్తిడితోపాటు ఆందోళన, నిరాశ, నిస్పృహలకు చక్కటి ఔషధం యోగా అని, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, మానసిక స్థితిమెరుగుదల, మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తుంది అని మనస్సుకు శరీరానికి మధ్య ఉన్న సంబంధాన్ని యోగా దృఢం చేస్తుందని,'యోగము' అంటే సాధన అనీ, యోగా అనేది ఒత్తిడిని తగ్గించడంలో, శారీరక బలాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల్లో ఉండే క్యాల్షియం కూడా తరుగుతూ ఉంటుందని, దీనిఫలితంగా ఎముకలు బలహీనం అయిపోతాయని, ఈ పరిస్థితుల్లో బోలు ఎముకల వ్యాధి సోకే అవకాశం ఉందిని, యోగాలోకొన్ని ఆసనాలు చేయడం ద్వారా ఎముకలు శక్తివంతమై వాటి యొక్క బరువు కూడా పెరుగుతుందని కనుక శారీరకంగా,మానసికంగా ధృఢంగా మారతారని, యోగా అనేది ఓ దివ్యౌషధం అని తెలిపారు .ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా.ఎన్ .సునీల్ రాజ్ మాట్లాడుతూ యోగాలో ప్రాణాయామం చాలాముఖ్యమైనది, దీని వల్ల విద్యార్థులలో జ్ఞాపక శక్తి, ఏకాగ్రత మెరుగుపడుతుందని తెలిపారు. బాడీ ఫిట్ గా ఉండాలంటే యోగతో నే సాధ్యమవుతుందని, ఆసనాలు చేస్తే రక్తప్రసరణ మెరుగవుతుంది, దీంతో గుండె ఆరోగ్యానికి హాని కలిగించే కొలెస్ట్రాల్,హైబీపీ, అధిక బరువుని కంట్రోల్ చేయడంలో యోగా హెల్ప్ చేస్తుంది తెలిపారు ఈ కార్యక్రమములో బి సి ఎన్ విద్యాసంస్థ లలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు పెద్దఎత్తునపాల్గొనిసుఖాసనం, ఆంజనేయాసనం, భుజంగాసనం, పవనముక్తాసనం, నటరాజాసనం, వృక్షాసనం వంటి ఆసనాలను చేసారు.ఈ కార్యక్రమములో బి సి ఎన్ విద్యాసంస్థల సెక్రటరీ ఎన్ . సాగర్ రాజ్ కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్డా .ఎస్. భాస్కరన్, లైబ్రేరియన్ డా శరవణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ . మాధవన్, గంగాధరన్, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, కుప్పండిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధారాణి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసెఫ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సుప్రియ, పబ్లిక్‌స్కూల్ హెడ్ మాస్టర్ దమయంతి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం.. ఆనందం.. ఆయుష్షు.. యోగ తోనే సాధ్యం..!

**ఎంపీడీఓ గిడ్డయ్య**

**యోగ-ప్రతి ఒక్కరికి దినచర్యగా మారాలి**

**ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలలో వక్తల ఉపోద్ఘాతలు**



ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉన్నప్పుడే తన జీవితం ఆనందమయం అవుతుందని, మనస్సు ప్రశాంతతను కలిగి ఉన్నప్పుడే ఆయుష్షు పెరుగుతుందని ఇవన్నీ యోగ చేయడం వలనే సాధ్యమవుతుందని ఎంపీడీవో గిడ్డయ్య పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో గిడ్డయ్య ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ఒక వ్యక్తి మానసిక పరిస్థితి సరిగా లేనప్పుడు,ఒత్తిడికి గురవుతారని, తద్వారా భావోద్వేగాలకు లోనై వ్యసనాల బారిన పడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. శరీరంలో ఉన్న మానసిక సాధనాలన్నిటికి ప్రశాంతతను కల్పించడమే యోగ అని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మానసికోల్లాసానికి యోగ ఒక మంచి సాధనం అన్నారు. ఏపిఎం స్వర్ణలత మాట్లాడుతూ యోగ చేయడం వల్ల శారీరిక బలంతో పాటు మానసిక పరివర్తన నూతనంగా ఉత్తేజితమవుతుందన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన యోగ కార్యక్రమం ప్రతి మనిషికి దినచర్యగా మారాలన్నారు. శారీరిక,మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్యానికి కలిగి ఉన్న సంపూర్ణ శిక్షణ అని వెల్లడించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, తద్వారా తెలివిగల ఆలోచనలతో చురుగ్గా ఉంటారని అన్నారు. ఏపీవో భార్గవి మాట్లాడుతూ ఉదయకాలంలో చేసే యోగ కార్యక్రమం మానసిక రుగ్మతలను తొలగించే దివ్య ఔషధమన్నారు. డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ వ్యక్తి మానసికంగా కృంగినప్పుడే అనారోగ్యం పాలవుతారని, యోగాను సాధనం చేయడం వల్ల భావోద్వేగాలను అదుపు చేయడంతో పాటు వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చున న్నారు. అనంతరం యోగా కార్యక్రమాలతో ప్రజలకు విస్తృత అవగాహనలను కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి,మోహన్ రెడ్డి, సర్పంచ్ మనోహర్, ఎర్రయ్య నాయుడు,పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి, రామ్మోహన్,గిరిబాబు, ఆయా పంచాయతీ సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజం కోసం యోగ అవసరం

**మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు.**



శ్రీకాళహస్తి, జూన్ 21,మనం న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. యోగ మాస్టర్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేసి ధ్యానం చేశారు. యోగ మనిషిని సమాజాన్ని ఉన్నత స్థితిలో నిలిపే సాధనమని అందుకే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోగా దినచర్యలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారని ఎస్ సి వి నాయుడు అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తిలో మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్సి వి స్వగృహంలో యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా యోగా మాస్టర్ భారతి సారధ్యంలో ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ప్రజలు యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ మాస్టర్ భారతి యోగాలో వివిధ రకాల యోగ పద్ధతులు ధ్యానం యోగాకు ఉన్న బాంధవ్యం యోగా చేయాల్సిన పద్ధతులు వివరించారు. ఎస్ సి వి నాయుడు మాట్లాడుతూ యోగా అనేది మానసిక శారీరక కలయికతో ప్రశాంతమైన దృఢత్వం ఇస్తుందని తద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని దీని కోసమే ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల జీవన దైనందిక జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలని కోరారు అన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ముని రామయ్య, ఎస్ సి వి దిలీప్, ఎస్ సి వి కిరణ్, గురు దశరథన్, నారాయణ యాదవ్, సత్రవాడ ప్రవీణ్ కుమార్, ప్రకాష్ నాయుడు, భాస్కర్ నాయుడు, గాలి బాలాజీ నాయుడు, హరి నాయుడు,అంజూరు రఘురాం, సుబ్రహ్మణ్యం, సురేష్ నాయుడు, ఢిల్లీ ప్రతాప్, చందు, కయ్యూరి శివ, పసల బాబు, రిటైర్డ్ అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యోగా తో ఆరోగ్యం పొందవచ్చు.

**రంగినేని చెంచయ్య నాయుడు.**

శ్రీకాళహస్తి, జూన్ 21,మనం న్యూస్. యోగా తో ఆరోగ్యం పొందవచ్చు ని మాజీ శ్రీకాళహస్తి ఏ ఎం సి చైర్మన్ అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏ ఎం సి చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, పార్టీ నాయకులు రేవిల్ల రమేష్, మనోహర్,కృష్ణమనాయుడు, నర్సయ్య, వెంకయ్య, మల్లి తదితర నాయకులు,ప్రధానోపాధ్యాయుడు ,ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు, ప్రతి ఒక్కరు యోగా ను చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## ఎస్.డబ్ల్యూ.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

కలికిరి జూన్ 21 మనం న్యూస్ : స్థానిక ఎస్.డబ్ల్యూ.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ అంజలి దేవి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. షీ దివ్య యోగ విద్యాలయం అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.యెస్.లక్ష్మీ కామన్ యోగ ప్రోటోకాల్ డెమో చేసి విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. యోగా సనాలు ద్వారా శారీరక మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ప్రతిరోజూ యోగా సనాలు వేయడం వలన కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం

కుప్పం జూన్ 21 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోయోగాతో మానసిక, శారీరక ఆరోగ్యంయోగాతో మానసిక శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి చిదంబరం తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో ఒక భాగమని, దీనిని ప్రతిరోజు సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ వి. నారాయణమూర్తి మాట్లాడుతూ.. యోగా మరియు ధ్యానం చిన్న వయసు నుండి సాధన చేయడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కుప్పం నుండి వచ్చిన యోగా శిక్షకులు అధ్యాపకులు మరియు విద్యార్థుల చేత వివిధ యోగాసనాలు మరియు ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎల్. బి ప్రదీప్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ సి రాజ్య లక్ష్మి, డాక్టర్ కే మాధవి, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసమే యోగ





పూతలపట్టు జూన్ 21:(మనం న్యూస్):అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా శనివారం పూతలపట్టు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక యందు విద్యార్థులచే యోగ కార్యక్రమం చేయించారు ఉదయం ఆరు గంటల నుంచి 8 గంటల వరకు పిల్లలు ఉపాధ్యాయులు సచివాలయ రెవెన్యూ మండల అభివృద్ధి శాఖ విద్యాశాఖ వివిధ శాఖలకు సంబంధించిన వారందరూ పాల్గొన్నారు కార్యక్రమంలో ఎంఈఓ వాసుదేవన్ పిడి , ఢిల్లీ రాణి మల్లేశ్వరి తాసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో నాగరాజు గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు ఉపాధ్యాయులు కృష్ణమూర్తి , సుధాదేవి సుబ్రహ్మణ్యం , చిట్టిబాబు ,నూర్జహాన్ హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



వెదురుకుప్పం మనం న్యూస్ జూన్ 21: వెదురుకుప్పం మండలంలోని అన్నీ సచివాలయాల పరిధిలో యోగా వేడుకలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీడీఓ పురుషోత్తం, వెదురుకుప్పం సచివాలయ పరిధిలోని 5 యోగా వేదికలలోను, నల్లవెంగనపల్లి జిపిలో జరిగిన యోగా కార్యక్రమంలోను, తహశీల్దార్ బాబు, సిడిపిఓ శోభారాణి, పచ్చికాపల్లం జెడ్‌పిహెచ్‌ఎస్ లో జరిగిన యోగా కార్యక్రమంలోను, అలానే వివిధ మండల స్థాయి అధికారులు వారికి కేటాయించిన సచివాలయాల పరిధిలో జరిగిన యోగా కార్యక్రమంలోను పాల్గొనడము జరిగింది. ఈ సంధర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అన్నీ సచివాలయాల పరిధిలో ప్రతి సచివాలయంకి 9 చొప్పున మండలంలో మొత్తం 117 యోగా వేదికలలో పిఇటి లు, గ్రామస్థాయి యోగా శిక్షకులచే నిర్వహించడమైనదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంధి, స్థానిక నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం లు, వైద్య సిబ్బంది, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ఉపాధ్యాయులు, పిఇటి లు, యువత, విద్యార్థులు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు, పౌరులు అందరు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చైతన్య స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



శ్రీకాళహస్తి జూన్ 21, మనం న్యూస్, పట్టణంలోని జయరాం రావు వీధిలోని శ్రీ చైతన్య స్కూల్ ఫస్ట్ బ్రాంచ్ లో అంతర్జాతీయ యోగా వేడుకల్లో భాగంగా పిల్లలందరూ యోగాసనాలు వేసి యోగాడేని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా ద్వారా వారి మానసిక అభివృద్ధి మరియు శ్రేయస్సుకు దోహదపడే జీవితకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి సుకన్య, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, ఏవో శివకుమార్, డీన్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత, ఫ్రీ ప్రైమరీ ఇంచార్జ్ గౌరీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యోగా తో ఆనందమయ జీవితం సాధ్యం

**ప్రపంచ యోగ దినోత్సవ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో త్రివిక్రమరావు**



సత్యవేడు, జూన్ 21,మనం న్యూస్: యోగా తో ఆనందమయ జీవితం సాధ్యపడుతుందని సత్యవేడు ఎంపీడీవో త్రివిక్రమరావు అన్నారు.ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మండలంలోని అన్ని సచివాలయ పరిధిలో యోగాసన కార్యక్రమాలు నిర్వహించారు.సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన యోగాసన కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు,తహసిల్దారు రాజశేఖర్, ఎంఈఓ రవి,ఆర్డబ్ల్యూఎస్ డిఈ శైలజ,విద్యుత్ సబ్ ఇంజనీర్ రవి,మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్, దాసు కుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.కాగా మండలంలో 17 సచివాలయం సంబంధించి 177 కేంద్రాల్లో యోగాసన కార్యక్రమాలు జరిగాయి.ఇందులో 24,498 మంది యోగాసన కార్యక్రమంలో పాల్గొని యోగ నిర్వహించారు.

## గురుకుల పాఠశాలలో జూలై చివరి తేదీ వరకు అడ్మిషన్లను తీసుకుంటాం

**ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య**



బంగారుపాలెం జూన్ 21. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2025 వ సంవత్సరం జూలై 31వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ బాలురలను తీసుకోనున్నట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య శనివారం పత్రిక ప్రకటనలో వివరించారు. విద్యార్థులకు మెరుగైన వసతులతో పాటు, విద్య బోధన,మంచి భోజనం ఇవ్వబడునని తెలిపారు. పదవ తరగతి 2025వ సంవత్సరంలో సాయి అనే విద్యార్థికి 485 మార్కులు అత్యధికంగా రావడం జరిగిందని తెలిపారు. చిత్తూరు జిల్లా నుండి గురుకుల పాఠశాలకు అర్హత కలిగిన విద్యార్థులు చేరవచ్చునని, స్కూల్ ప్రారంభం నుండి ఇప్పటివరకు 30 మంది విద్యార్థులు ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బంగారుపాలెం నందు చేరినట్లు తెలిపారు.

## తప్పిన పెను ప్రమాదం ముగ్గురికి గాయాలు



పూతలపట్టు జూన్ 21(మనం న్యూస్):పూతలపట్టు మండలం కిచ్చన్న గారి పల్లె వద్ద శనివారం తెల్లవారి జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయింది స్థానికుల కథనం మేరకు మండల సమైపాన కిచ్చన్నగారి పల్లె హైవే వద్ద టెంకాయ లు తీసుకొని వెళుతున్న టాటా ఏసీ వాహనం అదుపుతప్పి బోల్తా పడిపోయినది చిత్తూరు వైపు నుంచి తిరుపతి వైపు వెళుతున్న వివాహనం అతివేగంగా వెళ్లడంతో టైరు పేలిపోవడం తో అదుపుతప్పి బోల్తా పడింది వాహనంలో ఉన్న టెంకాయలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయింది వాహనంలో ఉన్నగాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## కంచర్ల రామయ్య అంతిమ యాత్ర కార్యక్రమం




కుప్పం జూన్ 21 మనంన్యూస్: కుప్పం నియోజకవర్గము సంబంధించిఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య గురువారం తుది శ్వాస విడిచిన సంగతి విధితమే. ఆయన అంత్యక్రియలను హిందూ సాంప్రదాయ పద్ధతిలో ప్రకాశం జిల్లా కందుకూరులో శనివారం నిర్వహించారు. ఈ అంత్యక్రియలలో కుప్పం తెలుగు తమ్ముళ్లు పాల్గొని, పార్థవదేహానికి నివాళులు అర్పించి, అయన ఆత్మ శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కడా కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు సతీష్ సమేతంగా పాల్గొనగా, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారాం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్నాథ్, నాయకులు కందస్వామి, రవి,మల్లనూరు కలై, బాలాజీ, కదిరిప్ప తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అనంతపురం

(చిత్తూరు,జూన్21,మనం న్యూస్):-రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియకు సంబంధించి ముఖ్య గమనిక. గ్రామ / వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని నిబంధనలకు లోబడి పారదర్శకంగా చేపట్టడం జరుగుతుంది. బదిలీల్లో సచివాలయ కార్యదర్శుల అర్హతలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుంది. బదిలీలను మీకు అనుకూలంగా/ మీరు కోరిన చోట చేయిస్తామని చెప్పే మాటలను, వదంతులను, ఇతరత్రా మాటలను నమ్మవద్దు. కేవలం సచివాలయ కార్యదర్శుల అర్హతలు అనుసరించి నిబంధనల మేరకే బదిలీలు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాం. అపోహలను నమ్మి మోసపోవద్దు.

## రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తా :తాహసిల్దార్ భాగ్యలక్ష్మి



చిన్న గొట్టిగల్లు జూన్ 21 మనం న్యూస్: రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని తాసిల్దార్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు మండల తాసిల్దార్ గా భాగ్యలక్ష్మి నూతన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌర సరఫరాలను ప్రజలందరికీ సకాలంలో అందేటట్లు దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. మండల ఆర్ ఐ జానకిరామ్ వీఆర్వోలతో కలిసి పుష్ప గుచ్చాలను అందించి ఘన స్వాగతం పలికారు. చిన్నగొట్టిగల్లు మండలంలో తాసిల్దారుగా పనిచేసిన జనార్దన్ రాజు బదిలీపై శ్రీకాళహస్తికి వెళ్లినట్లు తెలిపారు.

## అమ్మవారి సేవలో సినీనటి పద్మశ్రీ విద్య బాలన్



తిరుచానూరు, జూన్ 21 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సినీనటి పద్మశ్రీ విద్య బాలన్ శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గురుకుల ప్రవేశాలకు ఉత్తర్వులు జారీ, విద్యాలయాల జిల్లా కోఆర్డినేటర్ టి. పద్మజ



తిరుపతి కలెక్టరేట్, జూన్ 21 (మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న తిరుపతి జిల్లాలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతికి ప్రవేశ పరీక్ష వ్రాసిన విద్యార్థిని, విద్యార్డులకు సీట్లు కేటాయింపు కాని వారికి, స్లైడింగ్ పెట్టుకున్న వారికి కౌన్సిల్లింగ్ ద్వారా సీట్లు కేటాయింపునకు ఏపీఎస్ డబ్ల్యూఆర్ఈఐ సొసైటీ వారు ఉత్తర్వులు జారీ చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, గురుకుల విద్యాసంస్థల తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ టి. భారతి ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్డులు, వారి తల్లిదండ్రులకు చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబందిచిన 5వ తరగతి బాలికలకు, చిత్తూరు లోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల దగ్గరలో ఉన్న చిత్తూరు సంజయ్ గాంధీ కాలనీలో గల బాలికల గురుకుల పాటశాల నందు 22వ తేదీ (నేడు) ఆదివారం ఉదయం 9 గంటలకు, 5వ తరగతి బాలుర విద్యార్డులకు చిత్తూరు జిల్లా లోని పూతలపట్టు వేము ఇంజనీరింగ్ కళాశాల దగ్గరలో ఉన్న బాలుర గురుకుల పాఠశాలనందు 23 అనగా రేపు సోమవారం ఉదయం 9 గంటలకు కౌన్సిల్లింగ్ ద్వారా సీట్లు కేటాయించబడునని ఆ విద్యాలయాల జిల్లా కోఆర్డినేటర్ టి పద్మజ తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా ఆ ప్రకటనలో తెలియజేశారు.

# సంస్థాగత ఎన్నికల పరిశిలకుల మండల పర్యటన

**బయట పడ్డ గ్రూపు రాజకీయాలు జన బలం విజయ్ గౌడు వైపే**





రామసముద్రమ్ జూన్ 21: రామసముద్రమ్ మండలంలో గ్రూప్ రాజకీయాలు బహిర్గతం అయ్యాయి.తగా ఏడాదిగా నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రూపు రాజకీయాలు సంస్థాగత ఎన్నికల సందర్భంగా బహిర్గతం అయ్యాయి.రామసముద్రం సంస్థాగత ఎన్నికల నిర్వహణకు పరిశీలకులు గా శ్రీనివాసులు నాయుడు ను టిడిపి అధిష్టానం నియమించింది. ఈ మేరకు శనివారం ఆయన మండలానికి విచ్చేసారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు,కార్యకర్తలు రెండు వర్గాలుగా విడివిడిగా సమావేశాలు ఏర్పాటు చేశారు.ఎన్నికల పరిశీలకులు రెండు సమావేశాలలో పాల్గొని మండల పార్టీ అధ్యక్షుడు,గ్రామ కమిటీ అధ్యక్షుల కు సంబంధించి ఆశావకుల జాబితాను సేకరించారు. ఓ వర్గ సమావేశంలో గుండ్ల పల్లె శివారెడ్డి,మాలేనతం సుధాకర్ రెడ్డి,కమ్మవారిపల్లె చలపతి నాయుడు మండల పార్టీ అధ్యక్ష పదవినీ ఆశిస్తున్నట్లు పరిశీలకులు చెప్పారు.అలాగే ప్రస్తుత అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ సారథ్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో పలువురు నేతలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ కాలంలో పార్టీ అభివృద్ధికి విజయ్ కుమార్ గౌడ్ కృషి చేశారని ,జీర్ణావస్థలో ఉన్న టిడిపి ని పరుగులు పెట్టేలా చేశారని, తిరిగి విజయ్ కుమార్ గౌడ్ ను పార్టీ అధ్యక్షుడు గా నియమిస్తేనే సముచితంగా ఉంటుందని అత్యధికులు సూచించినట్లు ఎన్నికల పరిశీలకులు చెప్పారు .అలాగే ఆశావకు ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, మండల టిడిపి నేతలు,కార్యకర్తల ఏకాభిప్రాయం మేరకు మండల అధ్యక్షులు ఎన్నిక జరుగుతుందన్నారు.మరో రెండు రోజుల్లో మండల స్థాయిలో కార్యకర్తలతో మరోమారు సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే మండలంలో ఉన్న గ్రూప్ రాజకీయాలను ఏకతాటిపై కి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# గ్రూపు రాజకీయాల వల్ల ఒరిగేదెమిలేదు

**గ్రూపులవీడి మండల అభివృద్ధికి సహకరించండి.**

**టిడిపి మండల పరిశీలకులు కరణం శ్రీనివాసులు నాయుడు**



రామసముద్రం, జూన్ 21 మనం న్యూస్: టిడిపి నాయకులు గ్రూపు రాజకీయాలు విడచి మండల అభివృద్ధికి సహకరించాలని సోమల మార్కెట్ చేర్మేన్,రామసముద్రం మండలం టిడిపి పార్టీ పరిశీలకులు కరణం శ్రీనివాసులు నాయుడు అన్నారు.మొట్ట మొదటి సారిగా రామసముద్రం మండలానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా మండలానికి విచ్చేసిన ఆయనను నాయకులు ఆయన్ను దుశ్శాలవతో సత్కరించి, పూలమాలలు వేసి ఆహ్వానించారు.మాజీ మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, రాజేష్ స్వామి, మాజీ జెడ్పీటీసీ శివశంకర్ మండల నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.మండలానికి మొదటిసారిగా టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపన నుండి నేను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, శక్తి వంచన లేకుండా కృషి చేసినందుకు గాను సోమల మండలంలో ఎన్నో పదవులు స్వీకరించానన్నాడు.అలా నమ్మకంగా పార్టీకి సేవలు చేసినందుకు గాను ప్రస్తుతం సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొనసాగుతున్నాను.అలాగే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యంగ్ డైనమిక్ లీడర్ లోకేష్ బాబు ఆదేశాలతో రామసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ పరిశీలకుడుగా నన్ను నియమించడం జరిగిందన్నారు.నేడు ఇక్కడకు రావడం ముఖ్య ఉద్దేశం తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాల కొకసారి రాష్ట్ర స్థాయి నుండి మండలస్థాయి వరకు అధ్యక్షులను మార్చడం జరుగుతుందన్నారు.ఈ మండల అధ్యక్ష ఎన్నికలో మండలంలోని ప్రతి పంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుగా ఎవరు సమర్డుడని మీ వివరాలను సేకరించి,వచ్చే సోమవారం జరిగే మండల అధ్యక్షుడు నియామకం జరుగుతుందని తెలిపారు.అధ్యక్షుడుగా ఎవరెవరికి ఆశక్తి వుందని తెలిపారు.ఈ అధ్యక్ష రేసులో మూగవాడి పంచాయతీ గుండ్లపల్లి శివారెడ్డి,మాలేనత్తం పంచాయతీ నుండి సుధాకర్ రెడ్డి, కమ్మవారిపల్లె పంచాయతీ నుంచి చలపతి నాయుడు మొగ్గుచూపారు.తర్వాత చెంబకూరు రోడ్డులో ఉన్న రామసముద్రం టిడిపి మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద జరిగిన ఏర్పాటు చేసిన సమావేశానికి మండల పరిశీలకులు కరణం శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.ఆ సమావేశంలో కూడా మండల టిడిపి అధ్యక్షుడు రేసులో ఎవరున్నారు అని నాయకులను కార్యకర్తలను కోరగా, అక్కడున్న టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రస్తుతం వున్న అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ నే కొనసాగించాలని ఏకీభవించారు.అందరి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న మండల సలహాదారుడు కరణం శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ, అధ్యక్షుడు ఎన్నిక నలుగురు సలహాదారులు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరుగుతుందని,అలాకూడా తేలని పక్షంలో ఐవిఆరెస్ రాష్ట్ర పార్టీ తరపున మండలంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నవారందరికీ ఫోన్ చేసి ఎవరికి మెజారిటీ ఫోన్ కాల్స్ వస్తాయో వారిని మండల అధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.వైసిపి పాలనలో ఎంతోమంది మన నాయకులు కార్యకర్తలు కేసులు ద్వారా, దౌర్జన్యాలు ద్వారా ఎన్నో భాధలు అనుభవించి ఇల్లల్లోని నుండి బయటకి వెల్లే పరిస్థితి లేకుండా భాధలు అనుభవించారు.అలా చేసినందుకు ప్రజలు వైసిపి పార్టీకి బుద్దిచెప్పి కూటమి ప్రభుత్వాన్ని కనివిని ఎరుగని రీతిలో అత్యదిక మెజారిటీతో గెలిపించారు.ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇస్తామన్న సంక్షేమ పథకాలు కూడా ఒకటొకటిగా అమలు చేస్తున్నారు.ఈ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేసి రాబోయే పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో నూరు శాతం టిడిపి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలి.ఒకే పార్టీలో గ్రూపులు కట్టి రాజకీయాలు చేయాలని చూస్తే పార్టీ తీసుకునే చర్యలకు భాధ్యత వహించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో రాచకొండ మధుబాబు,మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కృష్ణంరాజు, నారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటిసిలు ముని వెంకటస్వామి, శివ కుమార్,రాజేష్ స్వామి,చిన్నాస్వామి, సర్పంచ్ ఇంజం వెంకటరమణ, పుంగనూరు రూరల్ మండలం పరిశీలకులు గజ్జెల సీతప్ప,మాజీ సర్పంచ్లు బందిలి శివ,కోవా కృష్ణమూర్తి,తలారి శ్రీనివాసులు,నమ్మవారిపల్లె వెంకటరమణ,తిప్పన్న, కొత్తూరు రమణ,భరత్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రూపేష్ రెడ్డి,మాల మహానాడు అధ్యక్షుడు కృష్ణప్ప, వడ్డెర సంఘం అధ్యక్షుడు రెడ్డెప్ప, ఆదర్శ పాఠశాల చేర్మెన్ బాలాజీ, యువ నాయకులు వికాస్ స్వామి,టేకుపల్లె వెంకటరమణ,రామ్మూర్తి, రంగాని వెంకటేష్, కైకాల శ్రీనివాసులు, విజయ్ కుమార్,పూలకుంట్లపల్లె నాగరాజ, మరియు మండలస్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి నుండి రక్షణ పొందండి.



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 21,మనం న్యూస్. జూన్ నెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగేటటువంటి అతి సార వ్యాధి నుండి రక్షణ పొందండిఅనే కార్యక్రమము లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు నేర్పాకోట యానాది కాలనీలో చిన్న బిడ్డల తల్లులకుశనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.చంటి బిడ్డలలో ఎక్కువగా ఈ అతి సార వ్యాధికి గురై మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నాయని పాలిచ్చే తల్లులు శుభ్రం పాటించకపోవడము, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడము, బహిరంగ మలవిసర్జన చేయడము, వీటి వలన పిల్లలలో అతిసార వ్యాధి కలుగుతుందన్నారు. బిడ్డలకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి, ఆరు నెలల తరువాత అనుబంధాహారము మరియు తగినంత పోషకాహారము ఇవ్వాలి, రోటా వైరస్ బారిన పడకుండా రోటా వ్యాక్సిన్ వేయించాలి. విటమిన్ ఎ ద్రావణాన్ని కచ్చితంగా తాగించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఎంఎల్ హెచ్పి లు ఆశలు పాల్గొన్నారు.

**గుప్తా మెడికల్స్ అధినేత మేడం నరసింహులు**

# గుప్తా స్మారకార్థం దినేష్ దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

**సేవాతత్పరుడు నరసింహులు గుప్తా చిరస్మరణీయుడు జోనల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ సంధ్యారెడ్డి**



గత నాలుగుదశాబ్దాలుగా పులివెందుల పట్టణంలో గుప్తామెడికల్స్ పేరుతో ప్రముఖఔషధ వ్యాపారిగా, నాణ్యమైన మందులను సరసమైన ధరలకు ప్రజలకు అందిస్తూ, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, అవోపా వంటి సేవా సంస్థల ద్వారా నిరుపేదలకు, అనాధలకు, వికలాంగులకు ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టిన మేడం నరసింహులు గుప్తా చిరస్మరణీయుడని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ చిన్న వయసులోనే సేవాతత్పరత అలవర్చుకున్న ఆయన కుమారుడు దినేష్ గుప్తా తనతండ్రి వర్ధంతి సందర్భంగా అవయవాలు లేని దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని జోనల్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ సంధ్యారెడ్డి పేర్కొన్నారు గుప్తా మెడికల్స్ యజమాని మేడంనరసింహులు గుప్తా పంచమ వర్ధంతిని పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక సంతాపసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఔషధ నియంత్రణఅధికారి సంధ్యారెడ్డి, డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘంసభ్యులతో కలిసి గుప్తా చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాలు మౌనం పాటించారు. అనంతరం దినేష్ గుప్తా అందజేసిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా"ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, గుప్తా మెడికల్స్ యజమాని దినేష్ గుప్తా, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, రొటేరియన్ బింగి రామ్మోహన్, జగదీష్ మెడికల్స్ రాజా, అవోపా అధ్యక్షులు మేడా సాయిబాబా, సత్యసాయి సేవాసమితి సుబ్రమణ్యం, జనార్ధన్, శివ, పగడాల సురేంద్రబాబు, బాబ్ జాన్, కడప జిల్లా డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహామూర్తి, పులివెందుల, జమ్మలమడుగు అసోసియేషన్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**అండర్ ప్యాసేజ్ నిర్మాణ పూర్తవడంతో హర్షం వ్యక్తం చేస్తున్న, వెపంజేరి, శెట్టి ఫోరం ప్రజలు**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామీణ ప్రాంతాల ప్రజానీకం**



చిత్తూరు, జీడీ నెల్లూరు:గంగాధర నెల్లూరు నియోజకవర్గం, జీడీ నెల్లూరు మండలం, వేపంజేరి సమీప ప్రాంతమైన బంగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ, శెట్టి ఫోరం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో పరిష్కారం లభించింది. దీంతో వేపంజేరి, శెట్టి ఫోరం గ్రామీణ ప్రాంతాల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ దగ్గుమళ్ళకు కృతజ్ఞతలు.., కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.జీడి నెల్లూరు మండలంలోని వెపంజేరి, బంగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ,శెట్టి ఫోరం గ్రామీణ ప్రాంతాల మధ్య హైవే రోడ్డును ఏర్పాటు చేయడంతో ఆ పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గ్రామ ప్రజలు తమ నిత్య కార్యకలాపాలను నిర్వహించుకోలేక ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో తాము పడుతున్న కష్టాలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు మొరపెట్టుకున్నారు. జాతీయ రహదారి కింది భాగంలో అండర్ ప్యాసేజ్ నిర్మాణం ద్వారా దీర్ఘకాలిక సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని విన్నవించారు. తక్షణమే స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., అండర్ ప్యాసేజ్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తిని మన్నించిన ఎన్డీఏ సర్కార్.., తక్షణమే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయించింది. గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి రాకపోకలకు అంతరాయం లేకుండా మార్గాన్ని సుగమం చేసింది. దీంతో వేపంజేరి, శెట్టి ఫోరం గ్రామీణ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలు శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధిని కొనియాడుతున్నారు.

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం..

# యోగాతో మానసిక ఉల్లాసం



చంద్రగిరి జూన్ 21 మనం న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని చంద్రగిరిలో శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వ వారి ఆదేశాల మేరకు ఉదయం 6 గంటలకు పాఠశాల నందు తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్. కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి,విద్యాశాఖ అధికార్లు ఎస్. లలిత కుమారి కె. భాస్కర్ బాబు , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ "ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం" అని థీమ్తో యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు. యోగా ఆరోగ్యం యొక్క శారీరక, మానసిక, భావోద్వేగ మరియు ఆధ్యాత్మిక కోణాలను సంబోధిస్తుంది. బలాన్ని మరియు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకుంటామని, ఉత్తరార్ధగోళంలో సంవత్సరంలో అతి పొడవైన రోజును సూచిస్తుంది.విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ యోగాను చేయడం అలవర్చుకోవాలని, తద్వారా మానసికంగాను, శారీరకంగానూ అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. యోగాను క్రమం తప్పకుండా చేయడం వలన చదువు పట్ల ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని, బాగా చదివి దేశానికి ఉపయోగపడే బావి భారత పౌరులుగా తయారు కాగలరని సూచించారు. అదేవిధంగా ఎంఈఓ మాట్లాడుతూ 5000 సంవత్సరాల క్రితం ప్రాచీన భారతదేశంలో ఉద్భవించినది యోగాని, ప్రపంచ శ్రేయస్సు మరియు శాంతికి సాధనంగా ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 2014లో జూన్ 21 న అంతర్జాతీయంగా యోగ దినోత్సవం ను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, భారతీయ జనతా పార్టీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాక చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ( కన్వీనర్ ) మేడసాని పురుషోత్తం నాయుడు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ దేవర మనోహర్, జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి ,భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడసాని అన్నపూర్ణ , భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు శానం బట్ల ముని లక్ష్మమ్మ, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ నాయుడు ,రామచంద్రపురం మండల ఇంచార్జ్ శంకర్ రెడ్డి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిఎన్‌టి సంఘాలచే అంతర్జాతీయ యోగా దినోత్సవం

**పి అమరనాథ్ ( జిల్లా ఇంచార్జ్ - డిఎన్టి సీడ్ ప్రాజెక్ట్ )**




తిరుపతి జూన్ 21 మనం న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తిరుపతి రూరల్ మండలం ఓటేరు నందు ఇంటర్నేషనల్ యోగ డే కేంద్ర ప్రభుత్వం డి ఎన్ టి బోర్డు, ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఈ వారి సూచనలు మేరకు పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం 'సంపూర్ణ%శ్రీ% ఆరోగ్యానికి ఖర్చులేని మందు, మానసిక వికాస సిద్ధి, శరీరం - మనసు మధ్య సమతుల్య సాధనకు సహాయపడేది యోగాఒక్కటే' అనే నినాదం మార్మోగుతోంది అని ఉమ్మడి చిత్తూరు జిల్లా డిఎన్టి సీడ్స్ స్కీమ్ మరియు పరివర్తన సేవా సంస్థ జిల్లా ఇంచార్జ్ పి అమరనాథ్ తెలియజేశారు.యోగ మరియు వ్యాయామం రెండు శారీరక మరియు మానసిక శ్రేయస్సు కోసం చేస్తారు, కానీ వాటిలో కొన్ని ముఖ్యమైన తేడాలు ఉన్నాయి. వ్యాయామం అనేది సాధారణంగా శారీరక బలం, ఓర్పు మరియు శక్తిని పెంచడంపై దృష్టి పెడుతుంది, అయితే యోగా శారీరక కదలికలతో పాటు శ్వాస నియంత్రణ, ధ్యానం మరియు మానసిక ప్రశాంతతను కూడా కలిగి ఉంటుంది అలాగే మనందరిలో ఫిజికల్, సైకలాజికల్ ట్రామా రెండూ ఉంటాయి. దైనందిన జీవనంలో శ్వాస తీసుకోవడం, వదలడం కూడా సరిగ్గా చేయడం లేదు. దీర్ఘ శ్వాస తీసుకోవడం, అంతే దీర్ఘంగా వదలడం వంటివి యోగా చేయడం వల్లే లభిస్తుంది. యోగాలో ప్రతి ఆసనం శ్వాసతో అనుసంధానించి ఉంటుంది. కొన్ని రోజులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ ఉంటే తినే ఆహారం, నిద్రా సమయం కూడా క్రమ బద్ధం అవుతుంది. మొదలు పెట్టేప్పుడు ముందుగా శ్వాస యోగా నుంచి ప్రారంభించాలి. అందుకు కపాభాతి వంటి శ్వాస యోగాసనాలు ఉన్నాయి. వారంలో రెండు రోజులు, మూడు రోజులు యోగా చేస్తే సరిపోదు. క్రమం తప్పకుండా చేయాలి. దీని వల్ల తలనొప్పి వచ్చినా.. ఎందుకొచ్చింది? ఫిజికల్గా, మెంటల్గా, ఫుడ్ పరంగా ఎక్కడ మిస్టేక్ అయ్యింది? ఈ సందేహాలకు సమాధానాలు వెంటనే తెలిసిపోతాయి. కోపం, అసహనం, చిరాకు వల్ల బంధాలలో ఇబ్బందులు తలెత్తుతుంటాయి. యోగా సాధన వల్ల వ్యక్తిగత జీవితం, బంధాలు కూడా సెట్ అవుతాయి. అంతర్గత ఆనందం కలిగితే చెడు వ్యసనాల జోలికి ఎంత మాత్రం వెళ్లకూడదని ఆయన సంచార జాతులు తెగల సంఘ సభ్యులకు కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ క్రమంలోనే పారిశుద్ధ్యం త్రాగునీరు రోజువారి మన దినచర్యలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి లక్ష్మి, కమ్యూనిటీ లీడర్ ఎన్ దొరస్వామి, సీసీపీలు రేఖ, కిరణ్ కుమార్, సునీత, పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ కార్యకర్తలు అంకయ్య రమాదేవి లక్ష్మీదేవి విజయ రీనా మరియు డిఎన్టి సంఘాల సభ్యులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ ఎదుట మహిళ ఆందోళన

ఎస్ఆర్ పురం జూన్ 21 మనన్లజ న్యూస్ ..ఎస్ ఆర్ పురం మండలంలోని పుల్లూరు క్రాస్ రోడ్ లో నాగవేణి అనే మహిళపై పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దిలీప్ నాయుడు ఆమెపై విచక్షణ రహిత దాడి చేశారు నేను నా ఇంటి వద్ద రోడ్డు పక్కన ఉంటే దిలీప్ నాయుడు అకారణంగా చీరలాగి రొమ్ముపైన శరీర భాగాలపైన దాడి చేశారు అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అతనిపై చర్యలు తీసుకోలేదని పోలీస్ స్టేషన్ వద్ద నాగవేణి కుటుంబ సభ్యులతో నిరసన వ్యక్తం చేశారు .దిలీప్ నాయుడు పై చర్యలు తీసుకోకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటా నాగవేణి ఆరోపించారు ఈ సందర్భంగా దిలీప్ నాయుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీస్ సిబ్బంది తెలిపారు..

## యోగ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పిన మార్గదర్శి పీఎం మోదీ.

**డా. చంద్రప్ప**



శ్రీకాళహస్తి, జూన్ 21,మనం న్యూస్: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించిన యోగాంధ్రకార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలలో విశేష స్పందన పొందుతోందని తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డా. చంద్రప్ప అన్నారు.ప్రధాని పాల్గొన్న యోగా వేడుక దేశవ్యాప్తంగా ప్రజలలో యోగా పట్ల అవగాహనను పెంచగా, ఆయన స్పూర్తితో రాష్ట్రంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు స్థానిక స్థాయిలో యోగా కార్యక్రంలో పాల్గొన్నారన్నారు. డా. చంద్రప్ప మిత్రులతో కలిసి యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా ఆరోగ్య భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంకావాలనిపిలుపునిచ్చారు.

# కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు ఆవేదన



శాంతిపురం మండలం జూన్ 21 మనం న్యూస్: శనివారం ఎయిర్పోర్ట్ బాధిత రైతులు మండల కేంద్రంలోని బడుగుమాకులపల్లి వద్ద విలేకరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిపురం మండలం అమ్మవారిపేట, సొన్నే గాని పల్లి, కొలమడుగు, దండికుప్పం రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులందరూ చిన్న సన్నకారుల రైతులేనన్నారు.మా ప్రాంతంలో ఎయిర్పోర్ట్ వద్దు మా భూములు మాకు ముద్దు అని కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు పేర్కొన్నారు. ఇక్కడ అందరికీ ఒక ఎకరా రెండు ఎకరాలు లేదా ఐదు ఎకరాలు భూములు మాత్రమే ఉన్నాయి. ఈ భూములను తరతరాలుగా వారసత్వంగా పొంది ఎంతో కష్టపడి అప్పులు చేసి భూములను వ్యవసాయానికి అనుగుణంగా మార్చుకున్నామన్నారు. ఈ ప్రాంతం మెట్ట భూమి కావడంతో అత్యధికంగా బోర్లు వేసి ఒకటో రెండో బోర్లలో వచ్చే నీటితో బంగారం లాంటి పంటలను పండిస్తున్నామన్నారు. సంవత్సరానికి మూడు పంటలు పండించే సారవంతమైన భూములను ప్రభుత్వం ఏర్పాటు పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం చాలా దారుణం అన్నారు. 2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా భూములను లాక్కొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2014లో 450 ఎకరాలను ఎయిర్ పోర్టు కొరకు భూసేకరణ చేసి ఇప్పటివరకు పునాది రాళ్లు కూడా వేయలేదన్నారు. ఇక్కడ ఏర్పోర్ట్ వస్తే స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఎలాంటి ఉపయోగముండదన్నారు. ప్రభుత్వం చెప్పే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి గాని ఇంకో రకంగా ఏమైనా ఎగుమతులు చేయడానికి ఈ ప్రాంతంలో అలాంటి పారిశ్రామికవేత్తలు ఎవరూ లేరన్నారు. అదే ఎయిర్పోర్టుకు బదులు పరిశ్రమలు తీసుకొని వస్తే నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించిన వారవుతారన్నారు. తాము అభివృద్ధికి ఎన్నడూ అడ్డు కాదని మా యొక్క రైతుల పరిస్థితిని కూడా చూడాలని మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**డ్వాక్రా మహిళలకు రుణాలు త్వరితగతిన మంజూరు చేయండి**

**బ్యాంకర్లతో డిఆర్డిఏ పిడి శోభన్ బాబు**





రామచంద్రాపురం:రాష్ట్రంలోని మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చి తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని డిఆర్డిఏ పథక సంచాలకులు టిఎన్ శోభన్ బాబు అన్నారు. శనివారం మండలంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లతో రుణాల మంజూరు పై చర్చించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళలకు విరివిరిగా రుణాలు మంజూరు చేయాలని కోరారు. మండలంలోని ఏపీజీబీ ఆర్ సి పురం, కుప్పం బాదూరు బ్రాంచ్లకు మేనేజర్లను కలసి డ్వాక్రా మహిళలకు ఇచ్చే బ్యాంకు రుణాల టార్గెట్ మేరకు బ్యాంకు లింకేజీ, ఉమెన్ ఎంటర్ప్రైజెస్, పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ రుణాల మంజూరు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేసి ప్రభుత్వ లక్ష్యానికి సహకరించాలని బ్యాంక్ మేనేజర్లను ఆయన కోరారు. ప్రభుత్వం వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ పెన్యూర్ కింద మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళు తున్నదని ఆయన బ్యాంక్ మేనేజర్లకు తెలియజేశారు. బ్యాంకర్స్ కూడా ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా మహిళా వ్యాపారవేత్తలకు మండలానికి నిర్దేశించిన టార్గెట్ 230 మందికి గుర్తించిన ఔత్సాహిక వ్యాపారవేత్తలను తయారు చేసే దిశలో బ్యాంకర్స్ ప్రముఖ పాత్ర వహించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్ రాధాకృష్ణ , రాము , ఏపిఎం గురుమూర్తి, సీసీ సుధాకర్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు మానసిక ఆరోగ్యానికి యోగ అవసరం..!

**బ్లూమింగ్ బర్డ్స్ అధినేత హితేంద్ర నాథ్ రెడ్డి**

చంద్రగిరి జూన్ 21 మనం న్యూస్ : చంద్రగిరి బ్లూమింగ్ బర్డ్స్ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ యోగా కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ హితేంద్రనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలను అభ్యసించారు. యోగా యొక్క ప్రాముఖ్యతను, దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను హితేంద్రనాథ్ రెడ్డి వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంత అవసరము పిల్లలకు వివరించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, ఒత్తిడి తగ్గుతుందని, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఘనంగా యోగా దినోత్సవం






తిరుచానూరు, జూన్ 21 (మనం న్యూస్)11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తిరుపతి శిల్పారామంలో పరిపాలన అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని శిల్పారామంలోనే మూడు వేర్వేరు వేదికలలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. 1. హస్తకళా శాఖ సహకారంతో అంపిథియేటర్ వేదిక, 2. ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ తో బోటింగ్ ఐలాండ్ వేదిక, 3. ప్రతి రోజు శిల్పారామంలోకి వచ్చే వాకర్ల సమూహం కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ యోగా దినోత్సవాన్ని తిరుపతి శిల్పారామం ఒక విశిష్టమైన, ఆధ్యాత్మిక, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమంగా, మూడు వేదికలలో వైభవంగా నిర్వహించటం విశేషం.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



రామసముద్రమ్, జూన్ 21 మనం న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర లో భాగముగా రామసముద్రం మండలంలో 15 గ్రామ సచివాలయం లు, 130 వేదికలలో సుమారు 18000 మందితో యోగా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులుగా ఎంపిడిఓ భనుప్రసాద్ ఎంపిపి కుసుమ కుమారి వ్యవహరించి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రులు,వివిధ ప్రభుత్వ శాఖల కు చెందిన ఉద్యోగులతో యోగా నిర్వహించి యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

## మండలంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 21,మనం న్యూస్. సత్యవేడు నియోజకవర్గం బి ఎన్. కండ్రిగ మండలంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది.స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో, మండల పరిషత్ కార్యాలయం వద్ద, కనమనంబేడు గ్రామం లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయు లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు , టిడిపి నేతలు స్థానికులు ఉత్సాహంగా యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి టీడీపీ మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు,యోగాసనాలు వేశారు. అనంతరం యోగ చేయడం వల్ల వచ్చే ఉపయోగాలను వివరించారు. నిత్యం యోగ చేయడం వలన ఆరోగ్యం మెరుగుపడుతుందాన్నారు.ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగాను చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమం లో మాజీ ఎం పి పి రాజ్యలక్ష్మి, కాళంగి ఆయకట్టు మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్ నాయుడు, సర్పంచ్ జనార్ధన్, సంఘమిత్ర జయంతి, అంగన్వాడీ సరస్వతి,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ ఒక వ్యసనంలా మారితే ఆరోగ్యం పదిలం



శ్రీకాళహస్తి జూన్ 21, మనం న్యూస్, పట్టణంలోని శుక బ్రహ్మాశ్రమంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రజలచే యోగాసనాలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు విద్యా స్వరూపానంద స్వామి , సర్వాత్మ నందగిరి స్వామి ఆధ్వర్యంలో యోగా గురువు మార్కండేయులు ప్రజల చేత వివిధ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా యోగా గురువు మార్కండేయులు మాట్లాడుతూ మనిషికి సమస్త సౌకర్యాలు ఉన్నప్పటికీ మనశ్శాంతి కరువైందన్నారు. యోగాసనం ద్వారా మనశ్శాంతి పొందవచ్చన్నారు. మందులు, మాత్రలు కేవలం శరీరానికే ఉపయోగపడతాయని కానీ మనసుకు కావాల్సింది మనశ్శాంతి అని అది యోగ ఒక్క దానివల్లే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. పీఠాధిపతి సర్వత్మనంద గిరి స్వామి మాట్లాడుతూ యోగాసనం అన్నది మనిషి యొక్క దినచర్యలో ఒక భాగం అవ్వాలని ఆయన అన్నారు. మనిషి యొక్క స్వరూపాన్ని తెలుసుకోవడానికి యోగా ఎంతో ప్రాధాన్యతమైందన్నారు. యోగాసనాలతో పాటు మన శరీరాన్ని కూడా తగిన ఆహారంతో పుష్టిగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గరికపాటి రమేష్ బాబు, గిరి, సుబ్రహ్మణ్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన జనార్ధన రాజు




శ్రీకాళహస్తి, జూన్ 21,మనం న్యూస్: శ్రీకాళహస్తి తహశీల్దారుగా జనార్ధన రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి బాధ్యతలు అప్పగించారు. గతంలో ఇక్కడ తహశీల్దారుగా పనిచేసిన లక్ష్మీనారాయణ సాధారణ బదిలీల్లో భాగంగా తిరుపతి కలెక్టరేట్ కు వెళ్లగా ఆయన స్థానంలో చిన్నగుంతకల్లు తహశీల్దారుగా పనిచేస్తున్న జనార్ధన రాజు శ్రీకాళహస్తి తహశీల్దారుగా బాధ్యతలు తీసుకున్నారు. కార్యాలయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారం కోసం తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేయనున్నట్టు జనార్ధన రాజు తెలిపారు.

## తిరుచ్చి పై లక్ష్మి భూదేవి సమేత శ్రీనివాసులు విహారింపు



చంద్రగిరి జూన్ 21 మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురం లో వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తిరుచ్చి వాహనంపై లక్ష్మీ భూదేవి సమేత శ్రీనివాసులు ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి యధావిధిగా అర్చన, తోమాల సేవ, కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంకాలం ఆరు గంటలకు ఉత్సవ విగ్రహ మూర్తులను పడి కావలికి తీసుకొని వచ్చి, తిరుచ్చి వాహనంపై ఆ దేవదేవర్లను అధిష్టించి లక్ష్మి భూదేవి సమేత శ్రీనివాసులను సుగంధ పరిమళ పుష్పాలు మరియు ఆభరణాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి, ఆలయ మాడవీధుల్లో భక్తులకు కనువిందు చేస్తూ విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నడింపల్లెలో బంగారం, డబ్బు చోరీ



రామసముద్రామ్ జూన్ 21 మనం న్యూస్: రామసముద్రం మండలం అర్.నడింపల్లి లో పట్టపగలే దొంగలు పడ్డారు.గ్రామానికి చెందిన రమేష్ ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న నగదు యాభై వేలు డబ్బు,నూరు గ్రాముల బంగారు ఆభరణాలు దోచుకెళ్ళినట్లు భాడితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై రమేష్ బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ,ఇరుగుపొరుగు వారిని సంఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులను గుర్తించడానికి మదనపల్లె నుండి క్లూ టీమ్ ను రప్పిస్తున్నట్లు ఎస్సై తెలిపారు .

## శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన ఏవీఎస్వో గా రాధాకృష్ణ మూర్తి



తిరుచానూరు, జూన్ 21 (మనం న్యూస్) శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం నూతన ఏవీఎస్వో గా రాధాకృష్ణ మూర్తి శనివారం బాధ్యతల స్వీకరించారు. స్టేట్ ఇంటెలిజెన్సీ నుండి బదిలీపై శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి నూతన ఏవీఎస్వో గా వచ్చిన వారికి ఆలయ సూపరింటెండెంట్ రమేష్, విజిలెన్స్ సిబ్బంది స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి చెంత సేవ చేసే భాగ్యం కలిగినందుకు సంతోషం ఉందని తెలిపారు. అమ్మవారి సేవలో తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఆలయ రక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు

### తీసుకుంటున్న చిత్తూరు జిల్లా పోలీసులు



(చిత్తూరు జూన్21,మనం న్యూస్):-చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, %శ్రూ% ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్ నేతృత్వంలో చిత్తూరు ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపథ్యంలో నిన్నటి రోజున జరిగిన తనిఖీల్లో 19 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని రెండవ తరగతి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 7 మందికి రూ.70,000 జరిమానా, బహిరంగంగా మద్యం సేవించిన 12 మందికి రూ.12,000 జరిమానా విధించబడింది. మొత్తం రూ.82,000 జరిమానాలు విధించబడ్డాయి. ఈ సందర్భంగా ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర మాట్లాడుతూ "రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయి. ఈ రకమైన చర్యలు తీవ్రంగా తీసుకుంటామని, ఎవ్వరైనా నియమాలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధిస్తామని" హెచ్చరించారు. ప్రజలందరూ చట్టాలు పాటిస్తూ బాధ్యతతో ప్రవర్తించాలని సూచించారు.

## ఆర్ సి పురం లో ఉపాధి హామీ పనుల పరిశీలన



రామచంద్రపురం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను తిరుపతి డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ తనిఖీ చేశారు. శనివారం మండలంలోని నెత్త కుప్పం, కుప్పం బాదురు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. నెత్త కుప్పంలో ఫారం పాండ్ ( నీటి కుంట) పనులు చేసే కూలీలతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కుప్పం బాదూరులో కంపోస్ట్ పిట్స్ ను పరిశీలించి మస్టర్లను తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం రూ.300కు తక్కువ లేకుండా క్షేత్ర సహాయకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాస్టర్లు బినామీ పేర్లు పెడితే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, జూనియర్ ఇంజనీర్ భాగ్యలక్ష్మి, సాంకేతిక సహాయకురాలు ఆరోగ్య, క్షేత్ర సహాయకులు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వేయర్ రమేష్ బాబుకు ఘన సన్మానం.



రామచంద్రపురం: రామచంద్రపురం మండల సర్వేయర్ గా పనిచేసే బదిలీ అయిన ఎస్ రమేష్ బాబును గ్రామ సచివాలయ సర్వేయర్లు ఘనంగా సన్మానించారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తిరుపతి అర్బన్ మండలానికి సర్వేయర్ గా బదిలీ అయిన ఎస్ రమేష్ బాబును దుశ్యాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపకాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉపతహసిల్దార్ అమృత, మంజుల, మధుబాబు,, షణ్ముఖ రెడ్డి, భాష, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ' ఆరోగ్య సమాజ కోసమే యోగ " తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి.



తిరుపతి రూరల్, జూన్ 21 (మనం న్యూస్) అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం పురస్కరించుకొని పెరుమాళ్ళపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ దినోత్సవం నిర్వహించారు. యోగా చేసి, ధ్యానం చేశారు. యోగ మనిషిని స్థితిలో నిలిపే సాధనమని అందుకే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోగా దినచర్యలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారని ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలు యోగాలో పాల్గొని వివిధ రకాల యోగ పద్ధతులు ధ్యానం యోగాకు ఉన్న బాంధవ్యం యోగా చేయాల్సిన పద్ధతులు వివరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది మానసిక శారీరక కలయికతో ప్రశాంతమైన దృఢత్వం ఇస్తుందని తద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని దీని కోసమే ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల జీవన దైనందిక జీవితంలో యోగ భాగస్వామ్యం కావాలని కోరారు అన్నారు.

## యోగ ఒక వ్యసనంలా మారితే ఆరోగ్యం పదిలం



శ్రీకాళహస్తి జూన్ 21, మనం న్యూస్, పట్టణంలోని శుక బ్రహ్మాశ్రమంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రజలచే యోగాసనాలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు విద్యా స్వరూపానంద స్వామి , సర్వాత్మ నందగిరి స్వామి ఆధ్వర్యంలో యోగా గురువు మార్కండేయులు ప్రజల చేత వివిధ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా యోగా గురువు మార్కండేయులు మాట్లాడుతూ మనిషికి సమస్త సౌకర్యాలు ఉన్నప్పటికీ మనశ్శాంతి కరువైందన్నారు. యోగాసనం ద్వారా మనశ్శాంతి పొందవచ్చన్నారు. మందులు, మాత్రలు కేవలం శరీరానికే ఉపయోగపడతాయని కానీ మనసుకు కావాల్సింది మనశ్శాంతి అని అది యోగ ఒక్క దానివల్లే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. పీఠాధిపతి సర్వత్మనంద గిరి స్వామి మాట్లాడుతూ యోగాసనం అన్నది మనిషి యొక్క దినచర్యలో ఒక భాగం అవ్వాలని ఆయన అన్నారు. మనిషి యొక్క స్వరూపాన్ని తెలుసుకోవడానికి యోగా ఎంతో ప్రాధాన్యతమైందన్నారు. యోగాసనాలతో పాటు మన శరీరాన్ని కూడా తగిన ఆహారంతో పుష్టిగా ఉంచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు గరికపాటి రమేష్ బాబు, గిరి, సుబ్రహ్మణ్యం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగా ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బి ఎన్ కండ్రిగ టిడిపి నాయకులు.



బి ఎన్ కండ్రిగ జూన్ 21, మనం న్యూస్, సత్య వేడు నియోజకవర్గ సమన్వయకర్త గంగా ప్రసాద్ ని తన నివాసము నందు మర్యాద పూర్వకంగా కలిసిన బి ఎన్ కండ్రిగ మండల తెలుగుదేశం నాయకులు ఎక్స్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, ముని చంద్ర నాయుడు, రవి నాయుడు, కార్తీక్ నాయుడు, వెంకట రత్నం. ఈ సందర్భంగా గంగా ప్రసాద్ తో మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పడుతున్న ఇబ్బందులు మరియు మండల అభివృద్ధి పనులు గురించి చర్చించడం జరిగింది. దీనికి గంగా ప్రసాద్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు.

## పలు గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి



శ్రీకాళహస్తి జూన్ 21, మనం న్యూస్, మండలంలోని ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ మరియు ఎర్రంరెడ్డి పల్లె నందు ఎన్నికల సమయంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా పర్యటించి తాగునీటి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చిన బొజ్జల సుధీర్ రెడ్డి. ఎన్నికల్లోఇచ్చిన హామీ మేరకు సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఓబులాయ పల్లి ఎస్టీ కాలనీ మరియు ఎర్రంరెడ్డి పల్లె నందు ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించి కాలనీ వాసుల దాహార్తి తీర్చిన బొజ్జల రిషితా రెడ్డి. శ్రీకాళహస్తి మండలం ఓబులయపల్లి పాఠశాలను సందర్శించి పాఠశాలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అమ్మే పల్లె రోడ్డు మరమ్మతులు పూర్తి చేయండి

పూతలపట్టు జూన్ 21:(మనం న్యూస్):పూతల పట్టు నుండి అమ్మే పెల్లికి వెళ్లే గ్రామానికి గతంలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం జరిగింది అమ్మే పెల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో రైల్వే వంతెన క్రింద భాగం నందు రోడ్డు పాడవడంతోడరోడ్డు పనులు జరుగుతున్నాయి దీంతో అధికారులు ఆ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేసినారు దీనివలన చుట్టుపక్కల గ్రామాలైన కొత్తూరు సంజీవనైన ఊరు అమ్మేపల్లి ఉన్నది రోడ్డు వేయదానికి కంకర తోలు వేయడంతో నడిచి వెళ్లే దానికి కూడా దారి లేకుండా చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మండల కేంద్రంలోని రావడానికి వేరే మార్గం లేదని పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు

## రేష్నె రైజేషన్, సీనియార్టీ మేరకు బదిలీలు చేయాలి

### సొంత మండలాలలో పనిచేసే అవకాశం కల్పించాలి

### రేపటినుండి గ్రామ సర్వేయర్లు పెన్ డౌన్, నిరసన కార్యక్రమాలు



రామచంద్రపురం: గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న గ్రామ సర్వే ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి, రేష్నె రైజేషన్, సీనియార్టీ మేరకు బదిలీలు చేయాలని మండల గ్రామ సర్వే ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి మధు బాబు డిమాండ్ చేశారు. శనివారం ఆర్ సి పురం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నుండి చేపట్టే పెన్డౌన్ నోటీసును రీ సర్వే ఉప తహసిల్దార్ అమృతకు అందజేశారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి సోమవారం నుండి పెన్డౌన్ కార్యక్రమం చేపట్టి శాంతియుతంగా నిరసన చేపడుతామని తెలిపారు. ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న గ్రామ సర్వే ఉద్యోగులను సొంత మండలంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అంతర్ జిల్లాల బదిలీలు, మ్యూచువల్, స్పౌ, వికలాంగులకు, కిడ్నీ పేషెంట్ల ఉద్యోగులకు బదిలీలలో ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని కోరారు. ప్రమోషన్లు కల్పించి బదిలీల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, గుణశేఖర్, పురుషోత్తం, షణ్ముగ రెడ్డి, గ్రామ సర్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం



గుడిపాల జూన్ 21 మనం న్యూస్ గుడిపాల మండలం లోని 197. రామాపురం సచివాలయం నందు, కమ్మ తిమ్మయ్య పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన యోగాశిబిరం లో, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్య నాయుడు, బిజెపి చిట్టిబాబు కొల్లా ఇతర కూటమి నాయకులు సర్పంచి జనార్ధన్ , శేఖర్ , సుధా, బలరాం సచివాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొ న్న చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ, భారతీయ సనాతన సంస్కృతి మనందరి ఆరోగ్యం కోసం అందించిన బహుమతి యోగా అని, విద్యార్థులు తల్లిదండ్రులు రోజు యోగ వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడి జయించి సంతోషంగా ఉండాలని కోరారు.

## యోగాసనాలు దినచర్యలో భాగం కావాలి



చౌడేపల్లి జూన్ 21 మనం న్యూస్: యోగాసనాలు దినచర్యలో భాగం కావాలని విజయ వాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్ మూర్తి మండల ప్రత్యేక అధికారి విజయకుమార్ అన్నారు చౌడేపల్లి మండలం విజయవాణి నగర్ లోని విద్యాసంస్థల నందు యోగాంధ్రలో భాగంగా అధికారులు విద్యార్థులచే యోగాసనాలు వేయించారు పాఠశాల పరిధిలోని దాదాపు 1200 మంది విద్యార్థులు తెల్లవారుజామున పాఠశాల ఆవరణంలోకి చేరుకుని యోగాసనాలు వేశారు అదేవిధంగా నాయుని చంద్రశేఖర్ మూర్తి యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు యోగాసనాలు జీవన ప్రమాణంలో భాగస్వాములు కావాలన్నారు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే ఆసనాలు ఒక్కటే మార్గమని ధ్యానం అంటే శ్వాస మీద ద్యాస ఉంచడమేనని ఆయన ఈ సందర్భంగా వివరించారు అనంతరం అధికారులు విద్యార్థులు యోగాసనాలు వేయించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి ఎంఈఓ కేశవరెడ్డి, ఏవో పురుషోత్తం రెడ్డి విజయవాణి విద్యాసంస్థల ఐ సి ఎస్ ఇ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, గురుకులం ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేవీకే లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




కలికిరి జూన్ 21 మనం న్యూస్:కేంద్ర ప్రభుత్వం, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి మరియు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆదేశాల మేరకు కేవీకే సమన్వయకర్త డాక్టర్ కె.మంజుల ఆధ్వర్యంలో స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేవీకే సిబ్బంది మరియు అన్నమయ్య జిల్లాకు చెందిన అభ్యుదయ రైతులతో ఉదయం 7 గంటల నుండి 8.30 గంటల వరకు యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె మంజుల మాట్లాడుతూ మన పురాతన కాలం నుండి యోగా కు ఉన్న ప్రాముఖ్యత మరియు మానవాళికి జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. యోగా అనగా శరీరాన్ని మనస్సుని ఒక దాటిలోకి తేవడం అని, చిత్తశుద్ధితో యోగాభ్యాసం చేయడం ద్వారా ఎంతో మంది గొప్ప వ్యక్తులు, ఋషులు, మహర్షులు అయ్యారని, వివిధ శాస్త్రాలలాగా యోగ కూడా ఒక శాస్త్రం అని, మన దైనందిక కార్యకలాపాలలోనే యోగాను ఇనుమడింప చేసుకొని తద్వారా మానసిక ప్రశాంతత, ఉత్సాహము, ఆరోగ్య పరిరక్షణ పొందవచ్చని తెలియజేశారు. యోగాసనాలలోని ముఖ్యమైన పద్మాసనం, వజ్రాసనం, సూర్యనమస్కారం, ప్రాణాయామం, మత్స్యాసనం మొదలగు వాటి ప్రాముఖ్యత వివరిస్తూ సిబ్బంది మరియు రైతులతో కలిసి యోగాసనాలను చేశారు.

# మహిళలు, పిల్లలపై అత్యాచారాలు- భయంకరమైన పెరుగుదల

**మహిళలపై నేరాలను అరికట్టడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి**

**రాష్ట్ర మహిళా కమిషన్ను బలోపేతం చేయండి**

**మహిళలకు ఆర్థికంగా సాధికారత కల్పించడం వల్ల వారి ఆత్మగౌరవం పెరుగుతుంది.**

**డిసిసి అధ్యక్షురాలు విజయజ్యోతి**



కడప జూన్ 21: ఆంధ్రప్రదేశ్లో మహిళలు పిల్లలపై అత్యాచారాలు భయంకరమైన పెరుగుదల, మహిళలపై నేరాలను అరికట్టడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి రాష్ట్ర మహిళా కమిషన్ బలోపేతం చేయండి మహిళలకు ఆర్థికంగా సాధికారత కల్పించడం వల్ల వారి ఆత్మగౌరవం పెంచుతుందని డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎస్డీ విజయజ్యోతి శనివారం కడపలోని ఇందిరాభవన్ నుండి ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇందులో మహిళలపై పెరుగుతున్న హింసాత్మక నేరాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు 12 జూన్ 2024న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి, రాష్ట్రంలో మహిళలు, పిల్లలపై అత్యాచారాలు భయంకరంగా పెరిగాయన్నారు. కూటమి పాలనలో కీలక సంఘటనలు జరిగినాయి. 15 జూన్ 2024 విజయవాడలో ఒక 16 ఏళ్ల బాలిక గ్యాంగ్రేప్ చేయబడింది. 3 జూలై 2024 విశాఖపట్నంలో ఒక మహిళను అపహరించి క్రూరంగా దాడి చేశారు. 22 ఆగస్టు 2024 గుంటూరు నుంచి ముగ్గురు బాలికలు వ్యాపారం చేయబడ్డారు. 5 అక్టోబర్ 2024 అనంతపురంలో ఒక దళిత మహిళ బలత్కరించి హత్య చేయబడింది. 9 డిసెంబర్ 2024 నంద్యాల జిల్లాలోని నందికొట్కూర్లోని బైరెడ్డి నగర్లోని తన ఇంట్లో అనుమానాస్పద స్థితిలో కాలిన గాయాలతో ఇంటర్మీడియట్ విద్యార్థిని మరణించింది. 14 డిసెంబర్ 2024 తిరుపతిలో ఒక కళాశాల విద్యార్థినిని పగటిపూట అపహరించారు. 8 మార్చి 2025 (అంతర్జాతీయ మహిళా దినోత్సవం!) కర్నూలులో ఒక మహిళను స్టాకర్ కత్తితో కొట్టాడు. 19 మే 2025 నెల్లూరులో ఒక 12 ఏళ్ల బాలిక బలత్కరించబడిందిబీ నిందితుడు ఒక వారంలోనే బెయిల్ పొందాడు. 9 జూన్ 2025– కుప్పం మండలం నారాయణపురంలో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదనే కారణంతో ఒక మహిళను చెట్టుకు కట్టేసి ప్రజల సమక్షంలో కొట్టారు. 12 జూన్ 2025 రాజమహేంద్రవరంలో మానవ వ్యాపార రాకెట్ బయటపడిందిబీ 50ం మంది మహిళలు కనిపించకుండా పోయారు,.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మహిళా మంత్రి, హెూం శాఖ మంత్రి, రాష్ట్ర మహిళా కమిషన్ మహిళలపై జరుగుతున్న నేరాలు, ఘోరాలు అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

## ప్రత్యేక రాయలసీమ రాష్ట్రము కోసం

# ఎవరితోనైనా ఢీ కొంటాం.. సాధించుకుంటాం

**రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి**



కడప జూన్ 21: ప్రత్యేక రాయలసీమ రాష్ట్రము కోసం ఎవరితోనైనా ఢీ కొట్టి సాధించుకుంటామని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం ఆయన సత్య కుమార్ రాయలసీమ ఏర్పాటు విషయమై ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, రాయచూరు, బళ్ళారి, కోలార్, క్రిష్ణగిరి, వేలూరు, చిత్తూరు, మొత్తం 12 జిల్లాలతో కలిపి ప్రత్యేక రాయలసీమ రాష్ట్ర ఏర్పాటు సాధనకై నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. బి.జే.పి పార్టీ కాకినాడ సభ తీర్మానంలో ప్రతిపాదించిన వాటిని ఈ రోజు మర్చిపోయారని, చిన్న రాష్ట్రాలకు ప్రత్యేక రాష్ట్రం కల్పించాల్సిన అవసరాన్ని ఎందుకు దాటవేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంటులో రాష్ట్రాలను విభజించేటప్పుడు భారతీయ జనతాపార్టీ నేతలు చెప్పిన విధంగా చత్తీష్ ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, గోవా, మిజోరాం, త్రిపుర"లను రాష్ట్రాలుగా ఏర్పాటు చేసినట్లు రాయలసీమను కూడా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆర్టికల్ 3 ప్రకారం ప్రైవేటు బిల్లు పెట్టి ప్రత్యే రాష్ట్రం యివవ్వచ్చు కదా అని ప్రశ్నించారు. శ్రీబాగ్ ఒప్పందం" చరిత్రలో కలుక్కుమంటున్న జ్ఞాపకమని, రాయలసీమకు జరిగిన అన్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, ఈ ఒప్పందం అమలుకాని వైనాన్ని తలచుకుంటే గుండె భగ్గుమంటుందన్నారు. మనం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వున్నప్పుడు తెలుగువాళ్ళని తమిళులు వెనక్కి నెట్టివేస్తూ ముందుకు పోతున్నారని మనవాళ్ళలో ఆందోళన నెలకొందని, ఫలితంగా ప్రత్యేక తెలుగు రాష్ట్రంగా ఏర్పడాలనే భావన పెరిగి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు దారితీసిందన్నారు.

ప్రత్యక రాష్ట్రం ఏర్పాటు చేసిన అనంతరం ఆంధ్ర విశ్వ విద్యాలయానికి ఒక కేంద్రం విశాఖలో, మరో కేంద్రం అనంతపురంలో ఏర్పాటు చేయాలని, నీటిపారుదల విషయములో రాయలసీమకు 10 సంవత్సరాలపాటు ప్రాధాన్యత యివ్వాలని, అవసరమైతే అంతకంటే ఎక్కువకాలం కూడా ప్రాధాన్యత యివ్వాలని డిమాండ్ చేశారు. కృష్ణా, తుంగభద్ర, పెన్నా నదుల నీటి వినియోగములో భారీ పథకాలు రాయలసీమ కొరకు దృష్టి కేంద్రీకరించాలని, నీటి విషయములో వివాదం ఏర్పడితే రాయలసీమకే ప్రాధాన్యత యివ్వవలన్నారు.

రాయలసీమ, కోస్తా జిల్లాలకు సమాన సంఖ్యలో శాసనసభ స్థానాలు కేటాయించాలన్నారు. వీటి సాధనకు ఎవరికైనా కొట్లాడుతామని ఢిల్లీతోనైనా కొట్లాడుతామని కొంచెం వెంకటసుబ్బారెడ్డి హెచ్చరించారు.

## సమాజ సేవకుడిని ఘనంగా సన్మానించిన

# 11 కేవీ విద్యుత్ తీగల బాధితులు



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ నెల 18 మరియు 19 తేదీల్లో ""హైదరాబాద్ లోని అబిడ్స్, హెూటల్ రీగల్ నందు నిర్వహించారు. అందులో భాగంగా కుబీర్ గ్రామంలోని న్యూ అబాది కాలనీ వాసులు గత 20 సంవత్సరాలుగా తీవ్ర అవస్థలకు గురవుతున్నారని, వర్ష కాలం వస్తే అద్దె ఇండ్లలో ఉండవలసి వస్తుందని, గత 8 సంవత్సరాల కిందట 8 ఇండ్లు పూర్తిగా దగ్ధం అయ్యాయని కేసు నమోదైనప్పటికీ, ఇప్పటివరకు పాలకులు, అధికారులు ఎందరో మారుతున్నప్పటికీ""""మా తలరాతలు మాత్రం మారడం లేదని"""" జూన్ 23-2024 వరంగల్లోని టి. ఎస్. ఎన్. పి. డి. ఎస్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డికి సైతం వినతి పత్రం అందించామని, అంతే కాకుండా మాతో 4 లక్షల రూపాయల పై చిలుకు విద్యుత్ అధికారులు డిడి కూడా కట్టించుకొని సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, విద్యుత్ తీగలను మాత్రం తొలగించలేదని డా. సాప పండారి దగ్గర భాధితులు తమ భాదలు విన్నవించుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు డాక్టర్ సాప పండరి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లి, ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామారావు పటేల్ తొలగింపుకై కృషి చేస్తున్నారనే విషయాన్ని, ఆర్గనైజేషన్ ప్రతినిధుల సహకారం కావాలని కోరగా-సానుకూలంగా స్పందించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ తప్పకుండ కృషి చేద్దామని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ విజయ్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం విభాగం చైర్మన్ డాక్టర్ సాప పండరిని తీపి తినిపించి, పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యూ అబాది కాలనీ అధ్యక్షులు షేక్ హైదర్, సాప పోతన్న, బిట్లిన్ హనుమాన్లు, మేర రమేష్, యుసుఫ్, వహీద్ ఖాన్, ఫారుక్, మధ్వ పాషా,అయూబ్ ఖురేషి,కయ్యూమ్, మోసిన్, రఫిక్, వసీం పాల్గొన్నారు.

# విజ్ఞాన పీఠం ఉన్నత పాఠశాలలో యోగా వేడుకలు





కర్నూలు జూన్ 21 : కర్నూలు నగర శివారు జి. పుల్లారెడ్డి నగర్ లోని విజ్ఞాన పీఠం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 11వ ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 6:30 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త అనంత విశ్వ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది మనిషిని మానసికంగా, శారీరకంగా వికసితం చేస్తూ , జీవితాన్ని సమగ్ర దిశలో పయనింప చేయడానికి ముఖ్య సాధనమని తెలిపారు. ఇది కేవల%శీ% వ్యాయామం కాదు. శరీరము ,బుద్ధి, మనస్సు మూడు బాగుంటేనే వికాసవంతుడవుతాడని కూడా తెలిపారు. సభాధ్యక్షులుగా విజ్ఞాన పీఠం వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.రామిరెడ్డి మాట్లడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో యోగాను ఇంకా విస్తరించడానికి ప్రపంచవ్యాప్తంగా 177 దేశాల్లో అందరి ఆరోగ్యం కోరుతూ ముందుకు వెళుతున్నారని తెలిపారు. యోగా అనేది ప్రపంచం ప్రకృతితో ఏకత్వమై కనుగొనే మార్గమని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ మద్దిలేటి, చంద్రమోహన్, సుబ్రహ్మణ్యం, రణధీర్ రెడ్డి, సుదర్శన్ రావు, స్వర్ణలత,నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సోమయ్య, వంశీ రాఘవ, హిమాయత్ , రేణుకా, నాగిరెడ్డి, రఘు తదితరులు పాల్గొని యోగ ఆవశ్యకత గురించి ప్రసంగించారు.

## దళిత సర్పంచిని అవమానించిన నాయకులకు కొమ్ముకాసి జేసీని

# తప్పుదోవ పట్టించిన ఎం ఆర్ పి ఎస్ నాయకులు ముందుగా క్షమాపణ చెప్పాలి



ఆదోని జూన్ 21 :ఆదోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆదోని మండలం ధనాపురం గ్రామ సర్పంచ్ అయినటువంటి చంద్రశేఖర్ ఈనెల 16వ తేదీ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మరియు గుడిసె కృష్ణమ్మలు కేవలం ఎస్సీ కులానికి చెందిన వాడని సర్పంచిపై కుల వివక్షత చూపించి ఆలయ మెట్లు ఎక్కకుండానే కింద నిలువబెట్టి అవమానించిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై ఆదోనిలో ఉన్నటువంటి దళిత,గిరిజన సంఘాలు జేఏసీ గా ఏర్పడి చంద్రశేఖర్ ను ఎక్కడైతే అవమానపరిచారో అక్కడే క్షమాపణ చెప్పాలని, ఆలయ ప్రవేశం చేయించాలని అన్ని కుల సంఘాల వాళ్ళు తీర్మానించడం జరిగింది. అయితే మందకృష్ణ మాదిగ వర్గంలోని కొంతమంది మాత్రమే లోపాయికారి ఒప్పందం చేసుకుని జేఏసీ తీర్మానించిన విషయాలను పట్టించుకోకుండా బాధితుడు లేకుండానే క్షమాపణలు చెప్పినటువంటి మీరు ముందుగా దళిత జాతికి, జేఏసీకి క్షమాపణ చెప్పాలని తెలియజేస్తున్నాము. మీరు దేహశుద్ధి చేయాలనుకుంటే ఎవరైతే సర్పంచ్ ని అవమానించారో వారికి దేహశుద్ధి చేయాలనీ! దళితుల కోసం పోరాడుతున్న మా నాయకుడు జై భీమ్ ఎం ఆర్ పి ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మీద కాదని తీవ్రంగా ఖండిస్తున్నాము. కాదు కూడదు మేము ఇలాగే ప్రవర్తిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు అని తెలియజేస్తూ మీపైన చట్టపరంగా, న్యాయపరంగా చర్యలు తీసుకోవడానికి వెనకాడమని హెచ్చరిస్తూ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఆదోని నియోజకవర్గంలో కూడా బలంగా ఉంది. ధనాపురం సర్పంచ్ చంద్రశేఖర్ కు ఆలయ ప్రవేశం చేపించి ఆలయం ముందు క్షమాపణ చెప్పకపోతే, బాధ్యుల మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయ్యేంతవరకు జై భీమ్ ఎమ్ ఆర్పిఎస్ సంఘం ముందుండి పో ా ఁ ు ౖ త ు ం ద ి ని తెలియజేస్తున్నామని జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జి మాదాసుల రాజబాబు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర మాదిగలు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యోగ ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పిన ప్రధాని మోడి కి ప్రశంసలు

**కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్:డాక్టర్ పి.సి రాయులు .**




తిరుపతి జూన్ 21 మనం న్యూస్ : యోగ ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పిన మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరును కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ పి.సి రాయలు ప్రశంసించారు. శనివారం స్థానిక శిల్పారామం వాకర్స్ అసోసియేషన్ మరియు కస్తూరిబావి గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో 11వ ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో డాక్టర్ పి సి రాయలు పాల్గొని మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన శాశ్వత బహుమతిగా కోరుకుంటూ ఆరోగ్యం మరియు మానసిక శాంతికి మార్గదర్శకంగా దినోత్సవాన్ని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగ ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పిన తీరును అభివర్ణిస్తూ ప్రధానమంత్రి ఆశయాల మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో యోగ దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారని, అంతేకాకుండా రాష్ట్రంలోని ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కస్తూరిబా గాంధీ ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది మరియు అభిమానులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## సంగీత నృత్య నిరాజనంలో నటరాజ నంది అవార్డు కైవసం చేసుకున్న కీర్తిక వర్మ




తిరుపతి,జూన్ 21,మనం న్యూస్:హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నృత్య నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ మరియు సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సంగీత నృత్య నీరాజనం - 2025 అనే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిలో సిల్వర్ ఓక్స్ విద్యాలయంలో మూడవ తరగతి చదువుతున్న గల్లా మహేష్, చంద్రకళల కుమార్తె గల్లా కీర్తిక వర్మ సంగీత నృత్య నిరాజనంలో పాల్గొని ఆమె తన ఉత్తమ ప్రతిభతో అందరిని ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగానూ నిర్వాహకులు ఆమెకు నటరాజ నంది అవార్డును బహుమతిగా ప్రదానం చేసి సత్కరించారు.

## తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు చేతుల మీదుగా దొడ్ల

**కంపెనీ పాల శీతల కేంద్రం ప్రారంభోత్సవం**



చౌడేపల్లి జూన్ 21 మనం న్యూస్..... చౌడేపల్లి మండలం పందిళ్ళపల్లి పంచాయతీ కేంద్రం కొత్తపల్లి గ్రామంలో మినీ పాలసీతల కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు . రైతుల సౌకర్యార్థం పాడి రైతుల మెరుగైన ఉత్పత్తుల కొరకు మంచి ధరల కోసం . ఏర్పాటు చేయడం శుభపరిణామం. రైతులు తమ పాలను తీసుకువెళ్లి ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఎప్పుడైనా పోయవచ్చు. ముందు రైతులు సమయానికి పాలు పోయకుంటే పాల బండి వెళ్ళిపోతుందని రైతులు ఆందోళన చెందేవారు. ఈవీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని కంపెనీ వారు ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేయడం . రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ హెచ్వోడి . సురేష్. మేనేజర్లు రమణారావు. అరుణ నందన్. పాలసీతల కేంద్ర నిర్వాహకులు డి వెంకట్ రెడ్డి. పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

**మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి సూచన**

**నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో పెద్దాయన ను కలిసిన మదనపల్లె వైసిపి శ్రేణులు**





మదనపల్లె, జూన్ 21,మనం న్యూస్: ఇప్పటి నుంచే రాబోయే స్ధానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (పెద్దయన) సూచించారని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. శనివారం నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో తిరుపతిలో పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహంలో మదనపల్లె వైసిపి శ్రేణులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ముందుగా నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి లను కలిసి దుశ్శాలువతో సన్మానించి పూలబోకెలు అందించారు. అనంతరం మదనపల్లెలో తాజా రాజకీయ పరిస్థితులు చర్చించారు. గతంలో యాక్టివ్ గా పని చేసి ప్రస్తుతం సైలెంట్ గా వున్న వారి గురించి ఆరా తీసారు. తనను కలిసిన వారికి స్పష్టమైన సూచనలు చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకుని వెళ్ళి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఏడాదిలో ప్రభుత్వం పైన ప్రజలలో వున్న అభిప్రాయం సేకరించి, ప్రజా వ్యతిరేకతను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు వి.ఎస్.రెడ్డి, ఆవుల మల్లికార్జున, రమేష్, రఘునాథ రెడ్డి, మహేశ్వర రెడ్డి, శంకర, వెంకటేష్, రాఘువ, బాలకృష్ణ, హరినాథ్, ప్రసాద్. దినకర్ పాల్గొన్నారు.

## యోగాను జిల్లా ప్రజలందరూ ప్రతిరోజు అభ్యసించి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ కమిషనర్ వాసు మరియు జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం లను ప్రత్యేకంగా అభినందించారు అత్యంత ఉత్సాహంతో నెలరోజులుగా యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి యోగాని ప్రజల జీవితంలో భాగస్వామ్యం చేసి శరీరక మానసిక ఆధ్యాత్మిక పరిణితి సాధించేందుకు కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారుకార్యక్రమంలో ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గార్ల ఆధ్వర్యంలో విశాఖపట్నంలో "వన్ నేషన్ వన్ హెల్త్" అనే థీమ్తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రారంభ వేడుకల లైవ్ వీడియోను జిల్లా ప్రజలకు ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా అందుబాటులో ఉంచారు కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ డిఆర్ఓ మధుసూదనరావు రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్ జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ టిడిపి మరియు జనసేన పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.